ఎల్ నినోపై రైతులకు అవగాహన కల్పించాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 07 నవంబరు, 2026 | పేజీలు : 08

యాసంగి పంటలు వేయొద్దనడం సరికాదు



గూడెం లిఫ్ట్ ద్వారా నెలాఖరు వరకు సాగునీరు అందించాలి, 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా: మేకల దాసు

ప్రజాపక్షం / లక్షెట్టిపేట: ఎల్ నీనో ప్రభావం పేరుతో ఏసంగి పంటలు వేయవద్దని ప్రభుత్వం రైతులకు సూచించడం సరికాదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మేకల దాసు అన్నారు. రైతులకు సాగునీరు అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పంటలు వేయవద్దని చెప్పి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. శుక్రవారం లక్షెట్టిపేట మండలంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ద్వారా ఎల్లంపల్లికి సాగునీరు తెచ్చి, మంచిర్యాల జిల్లాకు 20 టిఎంసిల నీటిని కేటాయించి ఉంటే రైతులకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. సాగునీటి వనరులను అభివృద్ధి చేసి, ప్రత్యామ్నాయ మార్గాల్లో నీరందించాల్సిన బాధ్యతను విస్మరించి పంటలు వేయవద్దనడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గూడెం లిఫ్ట్ ద్వారా ఈ నెల 7 నుంచి సాగునీటి సరఫరా నిలిపివేయవద్దని డిమాండ్ చేశారు. పంటలు కోతకు వచ్చే వరకు, కనీసం ఈ నెలాఖరు వరకైనా నిరంతరాయంగా నీరందించాలని కోరారు. రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 10న మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో రైతులు, సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం, నాయకులు కేతి రెడ్డి రమణ రెడ్డి, దుర్గం దేవదాస్, అవునూరి వెంకటేష్, సంతాపూరి మధుకర్, ఆకుల రామన్న, లింగంపల్లి బానుచందర్, కంది సత్తయ్య, మేసు రాములు పాల్గొన్నారు.


నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు

సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి




ప్రజాపక్షం/నిజామాబాద్ : జిల్లాలోని వివిధ క్వారీల నుండి నిబంధనలకనుగుణంగానే ఇసుక రవాణాకు అనుమతించడం జరుగుతోందని, ఈ విషయంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మైనింగ్,ఇ ంజనీరింగ్ తదితర శాఖల అధికారులు హాజరై మాట్లాడారు. ఇసుక రీచ్‌లను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్‌తో ఇసుక కేటాయింపులు జరగాలని, ఇసుక రవాణా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తూ.చ. తప్పకుండా అమలయ్యేలా చూడాలని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయం భవన సముదాయాల నిర్మాణాలకు అవసరమైన ఇసుక నిల్వలను నిర్దేశిత ఇసుక రీచ్‌ల నుండి తరలించేందుకు అనుమతించినందున ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వీయ, డీఆర్ఓ గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, మైనింగ్ అధికారి బాలు, రెవెన్యూ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...

ఆర్‌టిసి కార్మికులకు అవమానం



వివరాలు మెయిన్‌లో..

క్రమం తప్పుతున్న గన్నేరువరం-సికింద్రాబాద్ బస్సు

డ్రైవర్ కండక్టర్ లేరంటూ ఆర్‌టిసి అధికారుల దాటవేత మంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి దుస్థితి..



ప్రజాపక్షం/గన్నేరువరం: గన్నేరువరం నుండి మానసాదేవి టెంపుల్, బెజ్జంకి, సిద్దిపేట మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లి తిరిగి అదే మార్గంలో రావాల్సిన ఆర్‌టిసి బస్సు సర్వీస్ క్రమం తప్పుతుండడంతో ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. బస్సు ఎప్పుడు వ స్తుందో, ఎప్పుడు రాదో తెలియక గంటల తరబడి బ స్టాపుల్లో పడిగాపులు కాస్తున్నారు. సుమారు మూడు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్‌టిసిఅధికారులతో కలిసి ఈ బస్సు సర్వీస్‌ను ఎంతో కోలాహలంగా, దండలు, బాణా సంచాల తో ప్రారంభించారు. కానీ ప్రారంభోత్సవ హడావిడి తగ్గగానే సర్వీసు పరిస్థితి ఆధ్వాన్నంగా మారింది.

దారి మళ్లిస్తున్న బస్సు

కొన్ని రోజులుగా సికింద్రాబాద్ వెళ్లిన బస్సు తిరుగు ప్రయాణంలో గన్నేరువరం రాకుండా సిద్దిపేట నుం చి నేరుగా రాజీవ్ రహదారి మీదుగా కరీంనగర్ వెళ్లిపోతుందని ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. దీంతో బెజ్జంకి, గన్నేరువరం మార్గంలోని గ్రా మాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధికారుల నిర్లక్ష్య సమాధానం

ఈ సమస్యపైఆర్‌టిసిఅధికారుల దృష్టికి తీసుకెళ్తే డ్రైవ ర్, కండక్టర్ కొరత ఉంది అని నిర్లక్ష్యంగా సమాధా నం చెప్పి దాటవేస్తున్నారని ప్రయాణీకులు మండిపడుతున్నారు. ఎన్ని సార్లు విన్నవించినా పెడచెపిన పె డుతున్నా రని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శా ఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వంత జిల్లాలోనే బస్సు ల కొరత, సిబ్బంది కొరత ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రారంభోత్సవాలకు ఉన్న శ్రద్ధ, ప్రజలకు సే వ చేయడంలో ఎందుకు లేదని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్‌టిసి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గన్నేరువరం-సికింద్రాబాద్ బస్సును క్రమం తప్పకుండా ని ర్ణీత సమయానికి నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆ యా గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు డిమాండ్ చే స్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సామాజిక సేవకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం అంబరాన్ని తాకేలా కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు.మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద అభిమానులు పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేపట్టారు. పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో పార్టీ శ్రేణులు నల్ల అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరై ఘనంగా జన్మదినాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని గ్రామాలలో మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించిన అనంతరం ఆయా గ్రామాల బిజెపి శ్రేణులు నల్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి రానున్న రోజుల లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి లోని నందన గార్డెన్ లో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అభిమానులు హాజరై మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి బొకేలు శాలువాలు పూల గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్ నల్ల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి



శ్రీకాంత్ ఆధ్వర్యంలో నల్ల జన్మదిన సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు,నల్ల మనోహర్ రెడ్డి అభిమానులు మహిళలు రేణుక భాగ్యలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన మేయర్

ప్రజాపక్షం / జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని 8వ వార్డు మారుతినగర్‌లో స్థానిక కౌన్సిలర్ కొలుగురి సురేష్‌తో కలిసి మేయర్ మొలుగు ప్రశాంత్ కుమార్ రూ.50 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. శుక్రవారం చేసిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.15 కోట్ల నిధుల నుంచి ఈ పనులు ప్రారంభించామని అన్నారు. స్థానిక కౌన్సిలర్ సురేష్ ఇచ్చిన మాట ప్రకారం తన వార్డులో రోడ్డు, డ్రైన్ సంబంధిత పనులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంబంధించిన ఏ సమస్య అయినా తాను నా దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. పాలకవర్గం ఉన్నంతకాలం 8వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వార్డును మరింత అభివృద్ధిపథంలో తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి, ఎఇ వికాస్, వడ్లకొండ రమేశ్, శ్రీకాంత్, రఫీ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు సాయిచరణ్

ప్రజాపక్షం /గంగాధర: గంగాధర మండల కేంద్రానికి చెందిన పుటుకం సాయిచరణ్ జాతీయస్థాయి అండర్19 పోటీలకు ఎంపికైనట్లు బిఆర్ఎస్ నాయకుడు పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్ శుక్రవారం తెలిపారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం తోపాటు ప్రతిభ కనబరచడంతో జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈనెల 10వ తేదీన జరగనున్న జాతీయస్థాయి అండర్19 పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పుటుకం సాయిచరణ్‌ను గంగాధర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, గంగాధర మండల ప్రజలు అభినందించారు. ఇక్కడ క్రీడాకారులు కోచ్ గంట విజయ్, డి.శ్రీనివాస్, ఉపేందర్, లవ కుమార్, ప్రణయ్, శ్రీనివాస్, వివేక్, హేమంత్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

బిసి సంక్షేమసంఘం అధ్యక్షుడిగా కనకరాజు

ప్రజాపక్షం/శంకరపట్నం: శంకరపట్నం మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మొలంగూర్ గ్రామానికి చెందిన దొంతరబోయిన భీమయ్య అలియాస్ నూనె కనకరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్యగౌడ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మొలంగూర్ శివారులోని శ్రీ లక్ష్మి ప్రసన్న గార్డెన్స్‌లో జిల్లా అధికార ప్రతినిధి పెనరు కుమార స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షుడిగా సదయ్య,ప్రధాన కార్యదర్శిగా బొంత సమ్మయ్య,బిసి యూత్ అధ్యక్షుడిగా ఎడ్ల శివకుమార్,యూత్ ప్రధాన కార్యదర్శిగా పూదరి తిరుపతి ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబిసి హక్కుల సాధన కోసం ఈ నెల 26న కరీంనగర్‌లో నిర్వహించే జిల్లా సమావేశానికి బిసికుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే డిసెంబర్ 14న ఢీల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా బహీరంగ సభ నిర్వహిస్తున్నామని దానికి హాజరై బీసీల ఐక్యత చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,యువజన జిల్లా అధ్యక్షుడు ముదాస్ సంజీవ్,జిల్లా నాయకులు జంపాల భూపతి,నీర్ల సతీష్ ,మొలంగూర్ సర్పంచ్ పూదరి రాజు,అర్కండ్ల సర్పంచ్ నేదురి పవన్,కుమార్,తాడికల్ పిఎసిఎస్ అధ్యక్షులు కేసర సంపత్,గద్దపాక మాజీ ఎంపిటిసి భూమ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: కలెక్టర్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ నియామక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆధ్వర్యంలో టాస్క్ సమన్వయంతో ఈ శిక్షణ,ఉద్యోగ నియామక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.యువతకు ప్రస్తుత పరిశ్రమలు, సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, శిక్షణ అనంతరం తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. డాటా అనలైజ్డ్ కోర్సులో 3 నెలల పాటు, రిటైల్ సేల్ అసోసియేట్ కోర్సులో 30 రోజుల పాటు, తెగ అస్లెన్ కోర్సులో 3 నెలల పాటు శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మెగా మార్ట్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా అందించే కోర్సు ఫీజు, శిక్షణ , ఉద్యోగ నియామక సహకారం పూర్తిగా ఉచితమని,అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.599 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక వైపున ఉన్న టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లికి నేరుగా వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి కోర్సుకు 50 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా నమోదు చేసుకోవాలని,రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 18112026 అని మరిన్ని వివరాల కోసం 90595 06807, 80966 59481 ఫోన్ సంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో కోరారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం.. అక్రమాలకు తావులేదు...

ప్రజాపక్షం/జమ్మికుంట : గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్య ంగా పాలక వర్గం పని చేస్తోందని రాజకీయ కక్ష లతో అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లే దని మండలంలోని అంకుశాపూర్ గ్రామ పాలకవర్గ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు స్పష్టం చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు కొందరు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగిస్తున్నారని వారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశామని తెలిపారు. పనుల కు ఆటంకం కలిగించవద్దని ముందుగానే సమాచారం ఇ చ్చినా కొందరు కాలనీవాసులు తమ కుటుంబ సభ్యులను, బంధువులను అడ్డం పెట్టి వాగ్వాదానికి దిగుతూ సర్పంచ్, ఉప సర్పంచ్‌లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలోని



ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని ఆ స్థలంలో పేదల ప్రయోజనార్థం లేదా కమ్యూనిటీ హాల్, శివాలయ నిర్మాణం చేపట్టేందుకు గ్రామస్థులు దాతల సహకారంతో సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పంచాయతీ విధులను అడ్డుకుంటూ దుర్భాషలాడిన వారిపై, నిరాధార ఆరోపణల తో పరువు నష్టం కలిగించేలా ప్రవర్తించిన వ్యక్తులపై ఎంపిడిఒ, ఆర్‌డిఒ, జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా మెమోరాండం సమర్పించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచ్ కవిడే కుమార స్వామి, ఉప సర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్, కోమల్ రెడ్డి, శంకర్రావు, సంపత్ రావు, మాజీ ఉప సర్పంచ్‌లు నోముల శ్రీనివాస్, చెల్పూరి రాములు, కడిపికొండ తిరుపతి రెడ్డి, అశోక్ రెడ్డిలతోపాటు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అవునూరి రమేష్ ప్రమాణ స్వీకార మహోత్సవం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఇటీవల శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన అవు నూరి రమేష్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై ఆవునూరి రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా రమణ స్వీకారం చేసిన అవు నూరి రమేష్ మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘ భవనాన్ని నూతనంగా నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని, సంఘ భవనానికి 10 గుంటల ప్రభుత్వ స్థలాన్ని సాధించేందుకుగాను సంఘ కార్యవర్గ సభ్యులందరికీ సహకారంతో ప్రభుత్వ విప్ విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి సాధిస్తామని తెలిపారు.కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు పరచటంలో ముందుంటానని ఆవునూరి రమేష్ స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవం



సందర్భంగా కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ నూతన అధ్యక్షుని శాలువాతో ఘనంగా సత్కరించారు.కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్ నూతన అధ్యక్షుని శాలువాతో ఘనంగా సత్కరించారు.మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్ అవునూరి రమేష్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు బొల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రత్నం,ఉపాధ్యక్షులు న్యాతరి దేవేందర్ కుమార్,క్యా దాసి రమేష్,ఎదుల్ల శంకరయ్య, సంతోష్ మేస్త్రి,కల్వల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి గడువు ముగిసినా నివేదిక తెప్పించకపోవడం విచారకరం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : పిఆర్‌సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు నివేదికను తెప్పించకోపోవడం విచారకరమని టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం టిఆర్టిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణఖేలు మాట్లాడారు. 2009 డిఎస్‌సి క్వాలీఫై అయిన టీచర్స్‌కి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించి 60 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను నివారించేందుకు వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టీఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు గుగులోతు రమేశ్ నాయక్, జిల్లా కౌన్సిలర్ ఇప్పకాయల ప్రకాశ్, సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతుగంటి రమేశ్, మూడ్ భరత్ శనిగరం బాలయ్య, నాయక్ బండి బలరాం పాల్గొన్నారు.

రంగపేట, దేవంపల్లిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/మానకొండూర్: మండలంలోని రంగపేట, దేవంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్రవెల్లి రాజలింగం మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తేమ శాతం సరిగా ఉంచుకొని ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో తాగునీరు, టార్పాలిన్, తూకంలో పారదర్శకత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్, కొత్త రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్, ఊటూర్ సొసైటీ అధ్యక్షులు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, మర్రి ఓదెలు, గోపు శ్రీనివాస్ రెడ్డి, దూలం వీరస్వామి గౌడ్, కనకం అశోక్, రామంజనేయులు, ముక్కెర సతీష్, బండి సమ్మయ్య, మాతంగి సహదేవ్, వేల్పుల కొమురయ్య, గుడాల మహేందర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్ఒసి అందజేత

ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి కుమార్ ఇటీవల నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఎల్ఓసి ని నిమ్స్ హాస్పిటల్‌కి అందజేయడం జరిగింది.విపత్కర పరిస్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి అండగా నిలిచి,చికిత్స నిమిత్తం ఎల్ఓసిని మంజూర్ చేయించారు.ఎల్ఓసి విషయంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి ప్రత్యేక చొరవ చూపించి బాధిత కుటుంబానికి అందజేశారు.కష్టకాలంలో అండగా నిలిచిన ఎంపీ బండి సంజయ్ కుమార్‌కి తాళ్లపల్లి కుమార్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కనకం సాగర్,జిల్లా కార్యవర్గ సభ్యులు,గద్దపాక గ్రామ ఉపసర్పంచ్ జంగ జైపాల్,బూత్ అధ్యక్షులు కనకం రాజయ్య,తదతరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదాసి రాజయ్య కుమారుడు శివకృష్ణ శ్యామల నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం లక్కారంలో ఘనంగా జరిగింది. ఈ మేరకు ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిశ్చితార్థం చేసుకున్న నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి, వివాహ మహోత్సవానికి సంబంధించిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లక్కారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు,మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

టిబి ముక్త్ భారత్ అభియాన్...



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారిని డా.ఏంజెలినా ఆల్ఫ్రెడ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బండలింగంపల్లి ఆయుస్మాన్ ఆరోగ్యం మందిర్ (పల్లె దవాఖాన)లో ఉచిత చెస్ట్ ఎక్స్‌రే క్యాంపు నిర్వహించారు. ఇట్టి క్యాంపులో 75 మంది హైరిస్క్ వాళ్లకి ఎక్స్‌రే తీసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుమ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్, టిబి సూపర్‌వైజర్ మహిపాల్, పద్మ, ఎంపిహెచ్ఎ బాబు, టెక్నిషియన్ బాలు, ఇంపాక్ట్ ఇండియా డిస్ట్రిక్ట్ లీడ్ నాగరాజు, ఎఎన్ఎం కమల, ఆశా వర్కర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నియామకం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బైనా మహేష్ పటేల్ నియమితులయ్యారు.ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆదేశాల మేరకు,వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ పటేల్ చేతుల మీదుగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన బైనామహేష్ పటేల్ నియామక పత్రాన్ని గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామస్తులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తేలు మారుతి పటేల్,బెల్లాల గంగాధర్ పటేల్,కోలా రమేష్,మార్గం నరేష్, దేశెట్టి భూమేష్,బైనా మల్లేష్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/ముత్తారం : రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముత్తారం మండలంలో ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పంటకు తీవ్ర విద్యుత్ కోతల వల్ల ఆశించిన దిగుబడి రాలేదని, ఆరుగాలం కష్టపడ్డ రైతాంగం ప్రస్తుతం తీవ్ర నిరాశలో ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ క్లిష్ట పరిస్థితిని ఆసరాగా చేసుకుని మండలంలో దళారులు, ప్రైవేటు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.గ్రామానికో రేటు, రోజుకో ధర నిర్ణయిస్తూ అమాయక రైతులను నిలువునా మోసం చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలంటే మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం తక్షణమే ఐకేపీ, సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తేవాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను నిబంధనల ప్రకారం చెల్లించడంతో పాటు, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్‌ను కూడా సత్వరమే విడుదల చేయాలని ఈ సందర్భంగా గుజ్జుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నరేష్



ప్రజాపక్షం/గొల్లపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనంలో సంఘ సభ్యుల సమావేశం ని ర్వహించి,సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపి క చేశారు. సంఘం అధ్యక్షుడిగా జేరిపోతుల నరేష్,ప్రధాన కార్యదర్శిగా చెవులమద్ది రమేష్, గౌరవ అధ్యక్షులుగా చెవులమద్ది హనుమాన్లు, చిర్ర దిలీప్,ఉపాధ్యక్షుడిగా నక్క అ శోక్, జంగిలి శ్రీనివాస్,సలహాదారుగా చెవులమద్ది గంగాధర్,కోశాధికారిగా చెవులమద్ది మల్లేష్,ప్రచార కార్యదర్శి గా చెవులమద్ది తిరుపతిని ఎన్నుకున్నారు. వీరితో పాటు ప లువురిని కార్య వర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అనంతరం నూతన అధ్యక్షుడు జేరిపోతుల నరేష్, కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు సంఘ ఐక్యత,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యుల కు సంఘ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి,శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,యువకులు, పాల్గొన్నారు.

అభివృద్ధి క్రెడిట్ కోసం ఎమ్మెల్యే ఆరాటం!

రైసుద్దీన్ విమర్శలు



ప్రజాపక్షం/మెట్‌పల్లి: కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి నర్సింగరావు చొరవతో జరుగుతున్న అభివృద్ధి పనులను తానే చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్ విమర్శించారు. శుక్రవారం జువ్వాడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి రూ.80 నుంచి రూ.100 కోట్ల వరకు నిధులు తీసుకురావడంలో జువ్వాడి నర్సింగరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోరుట్లలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు, రైతులకు 5 టీఎంసీల సాగునీరు అందించే ప్రయత్నం,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత తిరిగి విధుల్లో చేరేందుకు చేసిన చొరవ ఆయన కృషికి నిదర్శనమన్నారు.ఇతరులు చేసిన అభివృద్ధి పనులను తన ఖాతాలో వేసుకోవడం, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసుకోవడం ఎమ్మెల్యే మానుకోవాలని రైసుద్దీన్ హితవు పలికారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బత్తుల నరేష్,వేంపేట సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్,రెబ్బస్ మహేష్, పందిరి రమేష్,గుడిగంధుల అజయ్,మైనార్టీ టౌన్ అధ్యక్షుడు జాకీర్,అందే మారుతి,పిప్పెర రాజేష్,వంగ వేణు, నాగభూషణ్,పులిమామిడి ప్రవీణ్,బురం రాజేష్,కంభం నాగరాజు, జజుల రాజగోపాల్, మారపెల్లి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ఐక్యపోరాటానికి పార్టీల సంఘీభావం



ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద ఖాదీ కార్యాలయం ముందు లలిత కళా సమితి, మెట్‌పల్లి పాత తాలూకా ప్రాంత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైన మూడు రోజుల రిలే దీక్షలు శుక్రవారం కళాకారుల కోలాహలం మధ్య ఘనంగా ముగిశాయి. చివరి రోజు కళాకారులు డప్పు దరువులతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వక్తలు కోరారు.దీక్షా శిబిరాన్ని సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. వై.అనూప్‌రావు మాట్లాడుతూ కళాకారులకు అండగా ఉంటామని, వారి పక్షాన ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డా.జెవిన్ వెంకట్ కళాకారుల పోరాటంలో తాము సైతం భాగస్వాములవుతామని తెలిపారు.సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతినిధి చింతల భూమేశ్వర్ మాట్లాడుతూ సమాజహితం కోసం పోరాడే కళాకారులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమన్నారు. సామాజికవేత్త, కవి రాస భూమయ్య, సీనియర్ న్యాయవాదులు పుప్పాల లింబాద్రి,అలాల సత్యనారాయణ,తదితరులు కళాకారులకు సంఘీభావం ప్రకటించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు,పట్టణ అధ్యక్షుడు దోనికెల నవీన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణు,కౌన్సిలర్లు బోర్ల ఆనంద్, స్రవంతి లింగేశ్వర్,లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య,జాయింట్ సెక్రటరీ డీఎల్ఎన్ వర్మ,వివిధ మండలాల కళాకారులు,కళాభిమానులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/వీర్నపల్లి: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వీర్నపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మమత తిరుపతి యాదవ్ అన్నారు. వీర్నపల్లి మండలంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమత తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ... రైతులు రాత్రింబవళ్లు కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కల్పిస్తునట్లు తెలిపారు. దీనితో పాటు అర్హత కలిగిన సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ అందించడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారనుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ఈ నిర్ణయంతో మరోసారి నిరుపితమైందన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ఏఎంసీ తరుపున పూర్తి సహకారం అందిస్తామని, పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వికసిత భారత్ యువజన పార్లమెంట్ 2027 స్టేట్ లెవల్‌లో 3వ స్థానం సాధించిన గాయత్రి విద్యార్థిని

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ – 2027ఈరోజు గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ – 2027 కార్యక్రమంలో పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన అంశం “ఒకే దేశం – ఒకే ఎన్నికలు, ఈ సందర్భంగా కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని, భారతదేశంలో ఒకే దేశం – ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేయడం వల్ల కలిగే ప్రాముఖ్యత, ప్రయోజనాలు మరియు ఎదురయ్యే సవాళ్లపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. గాయత్రి విద్యార్థిని హరిప్రియ స్టేట్ లెవల్లో తృతీయ స్థానం సాధించడం జరిగింది. హరిప్రియను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ హరిప్రియకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

వార్డు ప్రజల ఆరోగ్య ప్రయోజనాలే ముఖ్యం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : వార్డు ప్రజల ఆరోగ్య ప్రయోజనాలే ముఖ్యమని సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిల్ ఏడో వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ అన్నారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు.ఇటీవల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కాల్వలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయించి,వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనంతరం స్థానికులతో మాట్లాడిన కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్, దోమల నివారణ కోసం ఇళ్ల పరిసరాల్లో డ్రమ్ములు, పాత్రలు, టైర్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : రైతులు వరికొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ఏఎంసీ చైర్మెన్ మేడిపల్లి దేవనంద్ అన్నారు.శుక్రవారం గుండారంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘం అధ్వర్యంలో ప్రారంభం జరిగిందని అన్నారు.కార్యక్రమానికి వైస్ చైర్మెన్ బుగ్గకృష్ణ మూర్తి హజరై మాట్లాడారు.రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మిమోసపోవద్దని అన్నారు.క్వింటాలుకు ఎగ్రేడ్ 2461 రూపాయలు,బి గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సన్నరకానికి ఐదువందల బోనస్ చెల్లిస్తుందని చెప్పారు.కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ నందికిషన్,కాంగ్రెస్ నాయకులు నర్సయ్య,గుండారం సర్పంచ్ సరోజ,మండల అధ్యక్షులు సుడిద రాజెందర్,బండారి బాలెట్టి,శశివర్ధన్ గౌడ్,డైరక్టర్లు రైతులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టుల గౌరవం మరింత పెరిగింది

ప్రజాపక్షం/రామగిరి: జర్నలిస్టుల గౌరవం, హక్కులకు మరింత గుర్తింపు లభించేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తున్నారని తెలిపారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నాలు చేయడం బాధాకరమని అన్నారు. ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట పడేలా జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణ, వృత్తిపరమైన స్వేచ్ఛ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని,ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సేవలను సమాజం గుర్తించాలని గాండ్ల మోహన్ పేర్కొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాపక్షం/సుల్తానాబాద్: పట్టణంలోని 8 వ వార్డు అశోక్‌నగర్ పాఠశాలలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను 8 వార్డు కౌన్సిలర్ చింతల రాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమలు చేస్తోందన్నారు. వీటి ద్వారా రేషన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగడంతోపాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిపిఒ మహేందర్‌రెడ్డి,అంగన్వాడి టీచర్ నల్ల శ్రీలత, రమ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రాజేశం,బోగిరి విజయకుమార్,వార్డు ప్రజలు,లబ్ధిదారులుఅధికసంఖ్యలోపాల్గొన్నారు.

ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కార్యక్రమాలు



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శు క్రవారం నాడు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 9, 10వ తరగతుల విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ముత్తారం తహసీల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజబాబు జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయు త వాతావరణంలో ఓటు వేయాలని కోరారు. పాఠశాల స్థా యి నుంచే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు విలువపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ఎలక్టోరల్ లిటర సీ క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాస రచన పోటీల్లో ఎన్.అభిరామ్ (10వ తరగతి) ప్రథమ బహుమతి,మణీషా (10వ తరగతి) ద్వితీయ బహుమతి సాధించారు. క్విజ్ పోటీల్లో పవిత్ర,అఖిల్, రిజ్వాన్, మనస్వినిల బృందం విజేతలుగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు కె.మహీపాల్‌రెడ్డి,లక్ష్మి రెడ్డి,సునీత,తోట ఉమేష్,మాలతి,రమా, విద్యార్థులు పాల్గొన్నారు.

విదేశీ భాషలలో ఉచిత ఫౌండేషన్ కోర్సులు

ప్రజాపక్షం/పెద్దపల్లి: తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ & కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థుల నుండి జపనీస్, జర్మన్, ఫ్రెంచ్, కొరియన్ భాషలలో 45 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సులలో ప్రవేశం పొందుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు,విదేశాలలో ఉద్యోగ అవకాశాలను పొందాలనుకునే అభ్యర్థులుకొరకు ఈ కోర్సులు ఉద్దేశించబడ్డాయని,పదవ తరగతి,ఇంటర్మీడియట్ ,డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని,అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధృవీకరణ పత్రాలు,ఒరిజినల్ ఆధార్ కార్డ్ (స్కానింగ్ ధృవీకరణ నిమిత్తం) ఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సమర్పించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలోని అర్హత కలిగిన మైనారిటీ (ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులు, జైనులు,పార్సీలు,బౌద్ధులు) అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుంటూ నవంబర్ 10, 2026 లోపు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, MAM క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, గోషామహల్, నాంపల్లి, హైదరాబాద్ 500001నందు దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు 040232 3611 2 9059050062 ఫోన్ నెంబర్లలో, directorsmccctelangana@gmail.com నందు అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల హక్కులు, రక్షణపై అవగాహన



ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షే మం,హక్కుల పరిరక్షణ, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం–2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై ఎలాంటి వివక్ష, వేధింపులకు తావులేదని తెలిపారు.విద్య,ఉపాధి, నివాసం తదితర అంశాల్లో వారికి చట్టపరమైన రక్షణ కల్పించబడుతుందని వివరించారు.ఎవరైనా అవమానించినా, వేధించినా లేదా తమ హక్కులకు భంగం కలిగించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా వారి భద్రత,సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే ట్రాన్స్‌జెండర్ల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహనను సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ట్రాన్స్‌జెండర్ల పట్ల ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ గౌరవం, సమానత్వ భావనతో వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవళి, షీ టీమ్ ఎస్ఐ లావణ్య,పోలీస్ సిబ్బంది,పెద్దపల్లి భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఆశ్రిత,తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య డిమాండ్



ప్రజాపక్షం/పెద్దపల్లి: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య అన్నారు.శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష శిబిరాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం విచారకరమన్నారు .2024లో వేతన బకాయిల కోసం, కనీస వేతనాలు మరియు రెగ్యులరైజేషన్ కోసం ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారని, 2026 ఫిబ్రవరిలో కూడా పెండింగ్ వేతనాలు, కనీస వేతనాల కోసం నిరసన తెలిపినప్పటికీ నేటికీ ఉద్యోగులు తమ హక్కుల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూకరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగులు నేడు ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేయడం అన్యాయం. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వీరికి తగిన వేతనాలు,ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే అందులో పనిచేసే ఉద్యోగుల జీవితాలకు భరోసా కల్పించాలి. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా సమ్మెను అణచివేయాలని చూడటం వల్ల ప్రజారోగ్య సేవలకు కూడా నష్టం వాటిల్లుతుంది.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్‌హెఉద్యోగుల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. కేవలం హామీలతో కాలయాపన చేయకుండా స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ జిల్లా కమిటీ సభ్యుడు కె.రాజు ఎన్ హెచ్ఎం సంఘ నాయకులు స్రైలాబ్‌రాణి,నర్మదా,రవళి,మేఘమాల,కొమురయ్య ,శ్రావణ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ బాలల సైన్స్‌లో విద్యార్థినుల సత్తా

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ – 2026 పోటీలలో జగిత్యాల మోడల్ స్కూల్ విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. జూనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన పెరాల కృష్ణిక, వైష్ణవి రూపొందించిన విజ్ఞాన నమూనా (సైన్స్ ప్రాజెక్ట్) జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో, వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.చిన్న వయసులోనే సైన్స్‌పై మక్కువ,పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ఆలోచనలతో అద్భుత ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి,పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ఆపన్నహస్తం అందించిన సిఎం సహాయనిధి

ప్రజాపక్షం/మెట్‌పల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలిచింది. మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన కోణం గంగు శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించాలని బాధిత కుటుంబం కోరడంతోటిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు చొరవ తీసుకున్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50 లక్షల విలువైన ఎల్వోసీ మంజూరు చేయించారు. గురువారం మెట్‌పల్లిలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ పత్రాన్ని సుజిత్‌రావు అందజేశారు.ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించి ఆదుకున్న మంత్రి శ్రీధర్‌బాబు, కల్వకుంట్ల సుజిత్‌రావులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మొగిలిపేట మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,నాయకులు దాసరి మోహన్,మొగిలి రాజేందర్, బస ఉపేంద్ర,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/మల్లాపూర్ : రాఘవపేట గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాల వద్ద ఎంపిడిఒ శ్రీకాంత్ తో కలిసి భూమి పూజ చేశారు. మహిళా సంఘ భవనాల సమావేశాలకు వచ్చే మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని,ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు గుర్తించి ప్రభుత్వ నిధులను సద్వినియోగ పరుస్తున్నామనీ గ్రామాభివృద్ధిలో గ్రామ ప్రజలందరికీ సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి మోహన్,సర్పంచ్ తోట శ్రీనివాస్ ఉప సర్పంచ్ నరసయ్య,పంచాయతీ పాలకవర్గ సభ్యులు,నాయకులు బైరి రవికుమార్,రాకేష్,విఓఏ తోపారపు రమ్య, మహిళ సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు

బాణసంచా దుకాణాల ఏర్పాటుపై మున్సిపల్ ఆంక్షలు

ప్రజాపక్షం/ధర్మపురి: ధర్మపురి పట్టణంలోని మార్కెట్ ప్రాంతం, రద్దీగా ఉండే ప్రధాన వ్యాపార కూడళ్లలో బాణసంచా (క్రాకర్స్) దుకాణాల ఏర్పాటుకు అనుమతి లేదని ధర్మపురి పురపాలక సంఘం కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.మార్కెట్ ప్రాంతాల్లో నిత్యం ప్రజలు, వ్యాపారులు, వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ,ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకొని రద్దీ ప్రాంతాల్లో బాణసంచా దుకాణాల ఏర్పాటును నిషేధించినట్లు ఆయన ప్రకటన ద్వారా తెలిపారు.పట్టణంలోని వ్యాపారులు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/బాల్కొండ : యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, బాల్కొండ)లో గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం అండ్ జంతుశాస్త్రం విభాగాలలో పార్ట్‌టైమ్ అధ్యాపకుల ఖాళీల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. ఐఐటి,జెఈఈ/నీట్ పరీక్షలు నిర్వహించటానికి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రంలో అర్హులైన పోస్ట్ గ్రాడ్యుయేట్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పాఠశాల పనివేళలకు ఉదయం ఒక గంట ముందు, ఒక గంట తర్వాత సాయంత్రం కోచింగ్ నిర్వహించబడుతుందని, అతిథి అధ్యాపకులకు పార్ట్‌టైమ్ పద్ధతి ద్వారా గౌరవ వేతనం 152 రోజుల కాలానికి గంటల ప్రాతిపదికన ప్రతి గంటకు రూ.650 ఇవ్వబడుతుందన్నారు. పేర్కొన్న సబ్జెక్టులలో అర్హులైన పోస్ట్ గ్రాడ్యుయేట్లు తమ దరఖాస్తులను, ఓరిజినల్ అర్హత పత్రాలతో ఈనెల 10 లోగా పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్ పేర్కొన్నారు.

బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఆర్టిసి రీజినల్ మేనేజర్ మూర్తికి నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటి వినతి



ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటి ఆర్టిసి రీజినల్ మేనేజర్ మూర్తికి శుక్రవారం వినతి పత్రం అందించింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ రోజుకు కనీసం 50 వేల మందికి పైగా ప్రయాణికులు బస్టాండ్‌ను వినియోగించుకుంటున్నారని, అయితే ప్రయాణికులు కూర్చునేందుకు తగినన్ని కుర్చీలు లేవన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ ఘోరంగా ఉందని, దుర్వాసనతో బస్టాండ్ అంతా దుర్గంధభరితంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారి, గుంతలమయంగా ఉండడంతో ప్రయాణికులు, ఆర్టిసి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జూబ్లీ బస్టాండ్, వరంగల్ తదితర ప్రాంతాలకు గతంలో నడిపిన విధంగా ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటి గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, అధ్యక్షులు ఆకుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కె. రామ్మోహన్ రావు, ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, ఉమాకాంత్, దారం భూమన్న, ప్రసాదరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

మహాలక్ష్మికి మంగళం పాడుతారా ?



ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించటం జరిగింది కానీ నిజామాబాద్ రీజియన్‌కు చెందిన అధికారులు తమ అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా తలవంపులు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 1, 2వ డిపోల నుంచి జెబిఎస్ సికింద్రాబాద్ వరకు పదుల సంఖ్యలో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడిచేవి అలాగే వరంగల్ రూట్‌లో వరంగల్ నగరానికి 1, 2వ డిపోలు, బోధన్, బాన్సువాడ, ఆర్మూర్ తదితర డిపోల నుంచి సుమారు 30 సర్వీసులు వరంగల్‌కు నడిచేవి కానీ నేడు జెబిఎస్ సికింద్రాబాద్ రూట్‌లో గానీ వరంగల్‌కు గానీ ఒక్కగానొక్క ఎక్స్‌ప్రెస్ సర్వీస్ కూడా నడిపించకపోవటం మహిళలను మహాలక్ష్మి పథకాన్ని అవమానించడమేనన్నారు. బస్సులను పెంచాల్సింది పోయి ఇలా తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో మాదిరి వరంగల్ నగరానికి జెబిఎస్ సికింద్రాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని ప్రయాణికులకు సరిపడా బస్సులనుఆర్టీసీ యాజమాన్యం నడపటం లేదని తక్షణమే ప్రయాణికులకు సరిపడా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆయా రూట్లలో నడిపించాలని కోరుతున్నామన్నారు. లేని యెడల భవిష్యత్తులో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో ఆందోళన చేపడుతామని తెలియజేస్తున్నామన్నారు.

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న

విఐపి పాఠశాలను సీజ్ చేయాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం



ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న విఐపి పాఠశాలపై తక్షణ చర్యలు తీసుకుని, పాఠశాలను సీజ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోరుతూ విద్యాశాఖ సూపరింటెండెంట్ దీపక్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సంబంధిత పాఠశాల ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే విద్యాసంస్థను నిర్వహిస్తూ, అన్ని అనుమతులున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులను నమ్మబలికి వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తోందని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనలు, కనీస మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, ఇతర చట్టపరమైన ప్రమాణాలను పాటించకుండా విద్యాసంస్థను నిర్వహించటం విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడటమేనన్నారు. ఇలాంటి అక్రమ విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పాఠశాలను తక్షణమే సీజ్ చేసి యాజమాన్యంపై తగిన న్యాయపరమన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నగరంలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇతర ప్రైవేట్ విద్యాసంస్థలపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్, నీరజ్, భాను, రాంచందర్, సన్ని, గణేష్ పాల్గొన్నారు.

సిఎంఆర్ చెల్లించని రైస్‌మిల్లర్లను వెంటనే అరెస్ట్ చేయాలి



ప్రజాపక్షం/నిజామాబాద్ : సిఎంఆర్ చెల్లించని రైస్‌మిల్లర్లను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సభ్యులు ఓమయ్య కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, నాయకులు రఘురాం, హన్మాండ్లులతో కలిసి ఎఒ బాల్‌రాజ్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి రైస్‌మిల్లర్లకు (కస్టమ్ మిల్లింగ్ రైస్) సిఎంఆర్ ద్వారా ఒప్పందం ప్రకారం నిర్ణీత సమయంలోగా ప్రభుత్వానికి బియ్యం చెల్లించాల్సి ఉందని, గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా కొద్ది మంది రైస్‌మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం చెల్లించకుండా బియ్యాన్ని ప్రైవేట్ మార్కెట్‌కు తరలించి కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకోవటం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిఎంఆర్ చెల్లించని రైస్‌మిల్ యజమానులను వెంటనే అరెస్ట్ చేయటంతో పాటు ఇప్పటికే పెండింగ్‌లోని 393 కోట్ల రూపాయలను ప్రభుత్వానికి జమ చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏ రైస్‌మిల్‌ను తనిఖీ చేసిన ప్రభుత్వాన్ని మోసం చేసిన దాఖలాలు కనిపిస్తున్నాయని, అందుకు సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులను కూడా అరెస్ట్ చేయాలన్నారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో రైస్‌మిల్లుల ఎదుట సంబంధిత అధికారులు కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

అరెపల్లి గ్రామంలో 'పొలం బడి' క్షేత్ర పాఠశాల నిర్వహణ



ప్రజాపక్షం /మామడ: మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బడి (రైతు క్షేత్ర పాఠశాల) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్య జాదవ్,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ అశోక్ కుమార్ పర్యవేక్షణ వహించారు. గ్రామ సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నిర్మల్ సమన్వయకర్త శ్రీ కె. రాహుల్ విశ్వకర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం & శుద్ధి : నాణ్యమైన విత్తనాల ఎంపిక ప్రాముఖ్యతను తెలియజేస్తూ, విత్తన శుద్ధి తప్పని సరిగా చేసుకోవాలని మరియు పంటలను ఆశించే వివిధ చీడపీడల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.జీవ నియంత్రణ ఆధునిక ఎరువులువ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్య జాదవ్ మాట్లాడుతూ, పొలంలో పంటకు మేలు చేసే మిత్ర పురుగులను గుర్తించి కాపాడుకోవాలని తెలిపారు.రసాయన ఎరువుల వాడకం తగ్గించి, భూసారాన్ని పెంచే ట్రైకోడెర్మా విరిడే వంటి జీవ శిలీంద్ర నాశినులు (బయో ఫర్టిలైజర్స్) వాడాలని, అలాగే దిగుబడి పెంపునకు నానో యూరియా వినియోగంపై రైతులకు మార్గదర్శనం చేశారు.ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున,రైతులు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి పంటకు బదులుగా సజ్జ,జొన్న, పెసర, మినుము, నువ్వులు, శనగ వంటి ఆరుతడి మరియు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

మావల మండల పరిషత్ సమీక్ష సమావేశం



ప్రజాపక్షం/మావల: మావల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశానికి ఆదిలాబాద్ ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై గ్రామాభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మిల్కా, ఎంఈఓ సరోజ, ఎంపీఓ నందిని, సర్పంచులు ధర్మపురి చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

9న మావల ఐటీ టవర్ ప్రారంభం

కలెక్టర్‌కు ఆహ్వానం పత్రం



ప్రజాపక్షం/మావల: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్‌ను ఈ నెల 9న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, ఎస్. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండలో ప్రమాదకరంగా కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ గ్రామ పంచాయతీకి వెళ్లే దారిలోని రేషన్ షాప్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గద్దె తక్కువ ఎత్తులో ఉండి విద్యుత్ తీగలు కిందకు ఉండటం, హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో చిన్న పిల్లలు, పశువులకు ప్రాణసంకటంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గద్దె ఎత్తు పెంచి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరారు.

రైతుగర్జన సభకు తరలిరావాలి

ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ప్రజాపక్షం/నేరడిగొండ: ఈ నెల 11న నిర్మల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు గర్జన సభకు నియోజకవర్గం నుంచి రైతులు, యువత భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తన నివాసంలో నేరడిగొండ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నాలుగు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ప్రజాపక్షం/మెట్‌పల్లి ఃమెట్‌పల్లి మండలంలోని మెట్లచిట్టాపూర్, ఆత్మకూరు,ఆత్మనగర్, ఏఎస్ఆర్ తండా గ్రామాల్లో నూతన వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సర్పంచులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఆత్మ) సుధాకర్ మాట్లాడుతూ ఎలొనినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యతను బట్టి పంటలు ఎంపిక చేసుకోవాలని, వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కోరుట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్,మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈఓనరేష్, సర్పంచులు,ఉపసర్పంచులు,రైతులు పాల్గొన్నారు.

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసీల్దార్ వరప్రసాద్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం ఃజగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్,యామాపూర్,ఎర్రాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్ స్థానిక సర్పంచులు రాజేష్, కనుక, నగేష్, రచనతో కలిసి ప్రారంభించారు.అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.ఏపీఎం అల్లే శంకర్, మహిళా సంఘాల సభ్యులు,సీసీలు,వీవోఏలు,రైతులు పాల్గొన్నారు.

సాంగ్వి,మల్లాపూర్ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ ఃదిలావర్‌పూర్ మండల పరిధిలోని సాంగ్వి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తో పాటు మల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ శాంతి భూషణ్ రావు ఉప్పల క్రీడా దుస్తులను విరాళంగా అందించారు.శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించేందుకు ఆయన ఈ సహాయం చేశారు.పాఠశాలల్లో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులకు ఈ క్రీడా దుస్తులను అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాంక్షించి ముందుకు వచ్చిన అడ్వకేట్ శాంతి భూషణ్ రావుకి ఉపాధ్యాయులు,గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు

ప్రజాపక్షం/నిజామాబాద్ఃఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి పూర్తి మద్దతు ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో సందర్శించి వారికి సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బస్తీలలో పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో నేషనల్ హెల్త్ మిషన్‌లో వివిధ క్యాడర్లలో పని చేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని ప్రభుత్వాలు వారిచే వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయన్నారు. సుప్రీంకోర్టు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే బేసిక్ వేతనాన్ని పూర్తిగా ఎన్‌హెచ్ ఉద్యోగులకు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, వారి కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యంకల్పించాలని, ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే కిందిస్థాయిలో ప్రజలకు బాలింతల ఆరోగ్యాలను కాపాడుతున్న ఉద్యోగులపై



ప్రభుత్వం కనీసం స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు. ఉద్యోగ కార్మికులను విస్మరించిన ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి చర్చించి న్యాయమైన ఎన్‌హెచ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఎఐటియుసి ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటుందన్నారు. ఈ సమ్మె శిబిరం సందర్శనలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నెల హన్మాండ్లు నాయకులు సంధ్యారాణి, కవిత, సరోజిని, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేయాలి

ప్రజాపక్షం / నస్పూర్ఃనాయీ బ్రాహ్మణుల సంక్షేమం, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ సభ్యులు ఐకమత్యంతో కృషి చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్ పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని లారీ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా నూతన బాధ్యుల ఎంపిక చేపట్టినట్లు జిల్లా కమిటీ ప్రతినిధులు తెలిపారు. నూతన కమిటీ గౌరవ సలహాదారులుగా గాద రాజేశం, పోలాకి భీమన్న, గౌరవ అధ్యక్షుడిగా అయిరిపెల్లి కనకయ్య, అధ్యక్షుడిగా మొలుమూరి రాజు, ప్రధాన కార్యదర్శులుగా కురిమిళ్ల శ్రీనివాస్, కంది సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా రాచకొండ శంకర్, అయిరిపెల్లి భూపతి, కోశాధికారిగా జంపాల వెంకట్ బాధ్యతలు స్వీకరించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నుందెల శంకర్, జిల్లా అధ్యక్షుడు అయిరిపెల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య, ఉపాధ్యక్షుడు విజిగిరి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు అయిరిపెల్లి సత్యం పాల్గొన్నారు.



నివేదికల చదివింపులకే సర్వసభ్య సమావేశం పరిమితం

ప్రజాపక్షం / కౌటాలఃగ్రామీణ ప్రాంత సమస్యలను పరిష్కరించాల్సిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. కౌటాల ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశం కేవలం అధికారుల నివేదికల చదివింపులకే పరిమితమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్, మిషన్ భగీరథ, ఉపాధి హామీ, ఐకెపి తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పటికీ వాటి పరిష్కారంపై స్పష్టమైన పురోగతి కనిపించలేదు. శాఖల వారీగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు కాకుండా ఎంపీడీవోనే సమాధానాలు చెప్పడం చర్చనీయాంశంగా మారింది. గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలు సైతం పరిష్కారం కాకపోవడంతో ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కన్నెపల్లి సర్పంచ్ మోర్లే పార్వతి తన గ్రామంలోని సమస్యలను గతంలో పలుమార్లు చెప్పినా స్పందన లేకపోవడంతో, ఈసారి లిఖితపూర్వకంగా రాసి



అధికారులకు అందించడం గమనార్హం. వెటర్నరీ వైద్యురాలు అంజలి భోజన సమయంలో కార్యాలయానికి తాళం వేసి వెళ్తామని చెప్పడం సమావేశంలో చర్చకు దారితీసింది. జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు గైర్హాజరు కావడంపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలపై బాధ్యత వహించి క్షేత్రస్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా పతికె రాజేందర్

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ఃఇటీవల గజ్వేల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ ఎన్నికల్లో నిర్మల్ పట్టణానికి చెందిన పతికె రాజేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం బెస్తవార్‌పేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన పతికె రాజేందర్ గతంలో సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తూ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. వివిధ ధార్మిక సంస్థల్లోనూ సేవలందిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు.ఆయన సేవలు,కృషికి గుర్తింపుగా రాష్ట్రస్థాయి కీలక పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట రమేష్,ప్రధాన కార్యదర్శి గుమ్ముల అశోక్,కోశాధికారి తోట రవి,కార్యదర్శి తోట రమేష్,బోడ శ్రీనివాస్,జెట్టి నరేందర్,పెంట రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/మాక్లూర్ ఃమండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నూతన కమిటీని ఎన్నిక చేసి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు నాగేష్‌రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ వినయ్‌రెడ్డి ఆదేశాలనుసారముగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయాకర్ ఆధ్వర్యంలో 16 మంది కాంగ్రెస్ కార్యకర్తలకు మండల ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, సెక్రటరీలగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వెంకటేష్, గంగాధర్, బూరోల్ల అశోక్, నాగేష్, పురుషోత్తం, టివిన్‌రెడ్డి, ఎండి.మోసి, రవిప్రకాష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాట్లను పరిశీలించిన సిపి

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 ముగింపు వేడుకల నేపథ్యంలో నిజామాబాద్‌కు రానున్న క్రీడాకారులకు వసతి ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించారు. శుక్రవారం జానకంపేట లోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. క్రీడాకారుల బస కోసం చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వసతి గదులు, తాగునీరు, పారిశుద్యం, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగానికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిపి తెలిపారు. బోధన్ ఏసిపి శ్రీనివాస్, సిటిసి ఏసిపి రాజశేఖర్, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, బోధన్ ఎస్‌హెచ్‌వో వెంకట్ నారాయణ, ఎడపల్లి ఎస్ఐ రమ తదితరులు ఉన్నారు.

హత్య కేసులో నిందితుడికి డబుల్ జీవిత ఖైదు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ధర్పల్లిలో మహిళను హత్య చేసి మరో నలుగురిపై హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడు కోటగిరి గంగాదాస్ (43)కు నిజామాబాద్ 4వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గాప్రసాద్ డబుల్ జీవిత ఖైదు విధించారు. ఒక హత్యకు ఒక జీవిత ఖైదు, నలుగురిపై హత్యా యత్నానికి మరో జీవిత ఖైదు, రెండింటికి రూ. పదివేల చొప్పున జరిమానా విధిస్తూ 105 పేజీల తీర్పు ఇచ్చారు.

విఒ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/హాజీపూర్ఃమహిళా సంఘాల బలోపేతానికి, వారి సమావేశాల నిర్వహణకు విఒ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ మాధవరపు శ్రీలత తెలిపారు. హాజీపూర్ మండలంలోని హాజీపూర్, ధర్మారం గ్రామాల్లో వివిజిరామ్ జి పథకం కింద 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న మూడు గ్రామ సమైక్య భవనాల నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మాధవరపు శ్రీలత, రామారావు పంచాయతీ రాజ్ ఏఈఈ అన్వర్, ఐకెపి ఎపిఎం వెంకటేష్ తో కలిసి ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. అంతకుముందు ధర్మారం గ్రామంలో ఇదే పథకం కింద 90 వేల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మేకల షెడ్డు నిర్మాణానికి కూడా భూమిపూజ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఈ భవనాలు దోహదపడతాయని, గ్రామ అభివృద్ధి పనులకు ప్రజలంతా సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిజిరామ్ జీ సిబ్బంది టిఏ అనూష, ఇసి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బాసర జోన్ జట్ల విజయమే లక్ష్యం!

జిల్లా ఎస్పి డాక్టర్ జానకి షర్మిల

ప్రజాపక్షం/నిర్మల్ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17,18,19 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్–2026లో సత్తా చాటేందుకు బాసర జోన్ క్రికెట్ జట్లు సమాయత్తమవుతున్నాయి.విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉండే పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, జట్టు సమన్వయాన్ని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ఈ క్రీడా పోటీల ప్రధాన ఉద్దేశం. పోలీస్ విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచేందుకు సిబ్బందికి ఈ పోటీలు మంచి వేదికగా నిలవనున్నాయి. ఈ క్రీడా పోటీల్లో భాగంగా క్లస్టర్–బి పరిధిలో నిర్వహించనున్న టీ20 క్రికెట్ పోటీల్లో మొత్తం 21 జట్లు పాల్గొననున్నాయి. ఈ నేపథ్యంలో బాసర జోన్ క్రికెట్ జట్లు పోటీలకు అవసరమైన సాధనను ముమ్మరం చేశాయి. నిర్మల్ జిల్లా కొండాపూర్ గ్రామ సమీపంలోని లక్కీ స్పోర్ట్స్ క్రికెట్ అకాడమీలో గత రెండు రోజులుగా క్రీడాకారులకు ప్రాక్టీస్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. పోటీల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ఆటగాళ్లు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. మ్యాచ్‌ల ద్వారా ఆటగాళ్ల వ్యక్తిగత ప్రతిభతో పాటు జట్టు సమన్వయాన్ని మెరుగుపరుచుకుంటున్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రాక్టీస్ మ్యాచ్‌లను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా వీక్షించారు. ఆటగాళ్ల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలను నిశితంగా పరిశీలించడంతో పాటు జట్టు సభ్యుల మధ్య సమన్వయాన్ని గమనించారు. క్రీడాకారులతో ముచ్చటించి వారి ఆటతీరును అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. క్రీడల్లో ప్రతిభ కనబరచాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు.పోలీస్ శాఖలో విధి నిర్వహణ ఎంత ముఖ్యమో,ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు కూడా అంతే అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడిని అధిగమించేందుకు, మానసిక ప్రశాంతతను పొందేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఆటగాడు వ్యక్తిగత ప్రతిభతో పాటు జట్టు విజయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆడాలని సూచించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో బాసర జోన్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌ల కోసం నిర్మల్ జిల్లాకు విచ్చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సైతం క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని పోలీస్ క్రీడాకారులతో కలిసి ఆడారు. ఆటగాళ్లతో మమేకమై క్రీడా స్ఫూర్తిని చాటారు.అనంతరం నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిశారు. పోలీస్ అధికారులు కూడా క్రీడల్లో పాల్గొనడం సిబ్బందికి మరింత ప్రోత్సాహాన్ని అందించింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.రాబోయే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో బాసర జోన్ క్రికెట్ జట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజా పక్షం/అల్లాదుర్గం : జాతీయ న్యాయ సేవా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ న్యాయమూర్తి ఎం. సుచరిత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ఈ సందర్భంగా న్యాయ సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు వాటిని పరిష్కరించుకునేందుకు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని సూచించారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, ఆర్థిక స్థోమత లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, వాటిని పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. సమాజంలో ఎదురయ్యే వివిధ సమస్యలపై న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. న్యాయ సేవలు ప్రతి ఒక్కరికీ చేరేలా సంబంధిత వ్యవస్థలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అంజయ్య లోక్ అదాలత్ బెంచ్ మెంబర్, సంగయ్య లీగలైట్ కౌన్సిల్, కోర్టు సూపర్‌డెంట్ పద్మావతి, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఎం.ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.



గన్ని బ్యాగుల డబ్బులు విడుదల

ప్రజాపక్షం/బోథ్ : గత రబీ సీజన్లో రైతులు మొక్కజొన్న అమ్మకాల సందర్భంగా సొంతంగా కొనుగోలు చేసిన గన్ని బ్యాగుల డబ్బులు విడుదలైనట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు.శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్ కు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.బోథ్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బోథ్ మండలంలో 29,399 బ్యాగులకు గాను 6,50,011.89 రూపాయలు సోనాల మండల పరిధిలో 12152 బ్యాగులకు గాను2,68,680.72రూపాయలుజిల్లా వ్యాప్తంగా 11,44,081.95 రూపాయలు విడుదలైనట్లు తెలిపారు.రైతులెవరు దళారుల మాయలో పడి తమ పంటను తక్కువ ధరలు అమ్ముకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు.రెండు మూడు రోజుల్లో జొన్న పంటకు సంబంధించిన గన్ని బ్యాగుల డబ్బులు కూడా విడుదల అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



పొచ్చెర, చింతగూడ గ్రామాలలో..
కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుల నియామకం

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పొచ్చెర, చింతగూడ గ్రామాలకు నూతన గ్రామ అధ్యక్షులను నియమించారు. పొచ్చెర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆలపాటి శ్రీకాంత్ రెడ్డి, చింతగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గోడం రమేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు భోజన్న మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో గ్రామ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నడికుంట ప్రవీణ్,పొచ్చెర మాజీ ఉప సర్పంచ్ యాటకరి నారాయణ,అశన్న,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

అదనపు కలెక్టర్ నగేష్

ప్రజాపక్షం/మెదక్ : యువతలో దాగిఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలు, ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం స్థానిక మెదక్ స్టేడియంలో అట్టహాసంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను అదపపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. యువజన ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, పాటలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం కవితా రచన తదితర పోటీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయడంతో పాటు, తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్సాహంగా పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు.



యాపాలగూడలో మిన్నంటిన గుస్సాడి నృత్యాలు



ప్రజాపక్షం/పెంబి : మండలం యాపాలగూడ గ్రామంలో గిరిజన సంప్రదాయ గుస్సాడి నృత్యాలు అంబరాన్ని తాకాయి. గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా గుస్సాడి కళాకారులు తలపై నెమలి ఈకలు ధరించి, డప్పు చప్పుళ్లకు తగ్గట్టుగా చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.మన సంస్కృతిని,గిరిజన ఆచారాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని గ్రామస్థులు,గ్రామ పెద్దలు పటేల్,మహాజన్ దేవరి పేర్కొన్నారు.గుసడి పండుగ సందర్భంగా ఒక గ్రామం నుండి ఇంకొక గ్రామానికి వెళ్లి ఆడ జరుగుతుంది అనే విధంగా ఆ గ్రామం ప్రజలు ఇక్కడికి వచ్చి గుసాడి పండుగ జరుపుకుంటారు.

ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో గోవత్స ద్వాదశి వేడుకలు



ప్రజా పక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్‌లో వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం గోవత్స ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గోమాతను, దూడను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా గోపూజ జరిపించారు.భక్తులు గోమాతకు ప్రదక్షిణలు చేసి,నైవేద్యం సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ నిమ్మగడ్డ సందీప్ శర్మ మాట్లాడుతూ.. సనాతన ధర్మంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోవత్స ద్వాదశి నాడు ఆవుతో పాటు దూడను పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని తెలిపారు.గోపూజ,గోసేవ మహత్యం గురించి వివరిస్తూ.. గోవును పూజిస్తే సమస్త దేవతలను ఆరాధించినంత పుణ్యఫలం దక్కుతుందని పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్నతో పాటు రమేష్,లింగాల రాము,లక్ష్మణ్,తుమ్మన్ పెళ్లి లక్ష్మణ్,సుధాకర్,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.మహిళలు, కాలనీవాసులు,పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై గోపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్న హెడ్ మాస్టర్‌కు సన్మానం

ప్రజా పక్షం/ఖానాపూర్ : అత్యుత్తమ రాష్ట్ర టీచర్ అవార్డు అందుకున్న హెడ్ మాస్టర్ కుచనపెల్లి శ్రీనివాస్ కి ఎలాగడప ప్రైమరీ స్కూల్ ఆవరణలో పబ్లిక్ ప్రిఫర్ పీస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు మరియు పెన్నులను పబ్లిక్ ప్రిఫర్ పీస్ సభ్యులు పంపిణీ చేశారు.అనంతరం సంస్థ కోఆర్డినేటర్,న్యాయవాది నేదూరి లలిత కుమారి మాట్లాడుతూ కుచనపెల్లి శ్రీనివాస్ నిర్మల్‌లో ప్రదర్శించిన దుర్యోధనుడి పాత్ర ఎంతో పేరు తెచ్చిందని,పిల్లల స్ట్రెంత్ పెంచడంలో గానీ,వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడంలో గానీ,మూఢనమ్మకాలను తన ఆటపాటల ద్వారా నిర్మూలించడంలో ఆయన పాత్ర ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ న్యాయవాది నేదూరి లలిత కుమారి, ట్రెజరర్ న్యాయవాది ఆకాష్ కార్ల మార్క్స్,ముంజ ప్రసాద్ గౌడ్,కాంగ్రెస్ బి.సి. సెల్ మండల అధ్యక్షులు ఆయన సేవలను కొనియాడారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేదూరి విజయ నిర్మల మరియు స్థానిక అంగన్వాడీ టీచర్ రత్నమల,విద్యా వాలంటీర్లు జ్యోస్నా మరియు ప్రత్యూష,సభ్యులు జాకబ్,ఇతర సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

సైబర్ వలలో పడొద్దు

ప్రజాపక్షం/జన్నారం : సామాజిక మాధ్యమాల వినియోగంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జన్నారం ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ సూచించారు. మండల కేంద్రంలోని ఎఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల జోలికి వెళ్లవద్దన్నారు. స్కాలర్‌షిప్‌ల పేరిట వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా, ఓటిపిలు ఎవరికీ ఇవ్వకూడదని, అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ముత్యం సతీష్, అధ్యాపకులు మోహన్, సత్తన్న, రాజం, రవి, శ్రావ్య, ప్రవళిక, సరిత, జోష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితులకు రక్తదానం

ప్రజాపక్షం/మంచిర్యాల : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు శ్రీచైతన్య పాఠశాల సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో ఆదర్శనీయమని పాఠశాల ఎజిఎం అరవిందరెడ్డి కొనియాడారు. డాక్టర్ బి. ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణ గోదావరి రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కల్వాల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో 25 మంది పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ చరణ్ తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సీమన్, ఎఒ విలాస్, జోసల్ పిఇటి రాజేందర్, పాఠశాల చైర్మన్ మల్లేంపేట శ్రీధర్, శ్రీచైతన్య ఐఐటీ విభాగం డైరెక్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

ప్రజాపక్షం/పెంచికలపేట : మేట్లు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఇసి జయింద్ కుమార్, ఎపిఒ సతీష్ సూచించారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వీబీజీ రామ్ జీ పథకంపై మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పాల్గొని పథకానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. పథకం పరిచయం, మేట్ల విధులు, పనుల మార్కౌట్స్, మస్టర్ నిర్వహణ, ఎన్ఎంఎంఎస్ యాప్ వినియోగం, పనుల నాణ్యత ప్రమాణాలు, జలసిరి కార్యక్రమం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై మేట్లకు సమగ్రంగా శిక్షణ అందించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ పనుల్లో నాణ్యతను కాపాడాలని స్పష్టం చేశారు.



డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎస్పి నితికా పంత్

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : గంజాయి వ్యసనానికి అలవాటుపడిన వారిలో మార్పు తెచ్చి, సాధారణ జీవనంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా ఎస్పి నితికా పంత్ తెలిపారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో శుక్రవారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో గంజాయి వినియోగదారులు, విక్రయాలతో సంబంధం ఉన్నవారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి నితికా పంత్ మాట్లాడుతూ గంజాయి వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు, కుటుంబ సంబంధాలపై పడే ప్రభావం, ఆర్థిక నష్టాలను వివరించారు. వ్యసనం నుంచి బయటపడాలనుకునే వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, అవసరమైతే రిహాబిలిటేషన్ కేంద్రాల్లో చేర్పించి వైద్య నిపుణుల ద్వారా చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. కాగజ్‌నగర్, ఈస్గాం మండలాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు



ప్రాంతాల నుంచి గంజాయి అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని, సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా 8712671111 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌సి అశోక్, టౌన్ సిఐ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

ప్రజాపక్షం/కెరమెరి : ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క స్పష్టం చేశారు. కెరమెరి మండలంలోని రాంజీగూడ, భీమన్‌గొంది గ్రామాల్లో నిర్వహించిన గుస్సాడి, దండారి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివాసీ సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చిన ఆమెకు గ్రామస్థులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన గుస్సాడి, దండారి నృత్యాలను ఆమె ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సుగుణక్క మాట్లాడుతూ ఆదివాసీల ఆచారాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు. ప్రతి గ్రామంలో దండారి ఉత్సవాల కోసం ప్రత్యేక షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొయగం సర్పంచ్ ఆత్రం ఆనంద్‌రావ్, ఉప సర్పంచ్ రాందాస్, పటేల్ సిదాం భీము, దండారి పెద్ద ఆత్రం దేవురావు, పోత్‌రాజ్ కమిటీ చైర్మన్ సిదాం రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ ఫరూక్, కొలం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, నాయకులు మడావి రాజు, సిదాం తిరుపతి, దిలీప్, వినేష్, కుంరం దేవేందర్, అయూబ్ ఖాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కడెం నీళ్లు వదలండి.. పంటలు కాపాడండి

ప్రజాపక్షం/జన్నారం : కడెం కాలువ నుంచి చివరి ఆయకట్టు వరకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నిరసనలో నాయకులు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు సాగునీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిసెంబర్ నెల వరకు నిరంతరాయంగా నీరందించాలని, చివరి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అనంతరం జన్నారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నీటి విడుదల జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఫజల్ ఖాన్, సుతారి వినయ్, సులువా జనార్ధన్, సిటిమల భరత్, బాణావత్ రాములు నాయక్, సందీప్ రావు, జాడి గంగాధర్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, కనుగంటి దేవయ్య, ఉప్పు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ సాగర్, ఇప్ప రాకేష్, ఆనందం పటేల్, బాణావత్ సాయికిరణ్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



లారీల దుమ్ముతో పంటలు నాశనం: రైతుల ఆందోళన



ప్రజాపక్షం/జైపూర్ : జాతీయ రహదారి నిర్మాణ పనులకు వెళ్లే భారీ వాహనాల వల్ల వెలువడే దుమ్ముతో పొలాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రహదారిపైకి చేరుకున్న రైతులు నిర్మాణ పనులకు వెళ్తున్న లారీలను అడ్డుకుని నిరసన తెలిపారు. రహదారిపై నిరంతరం నీళ్లు చల్లకుండా ఇష్టారాజ్యంగా వాహనాలు నడపడంతో దుమ్ము విపరీతంగా ఎగిసిపడి పంటలపై పేరుకుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై నీళ్లు చల్లిన తర్వాతే వాహనాలను అనుమతించాలని, పంటలు కాపాడుకునేందుకే తప్పనిసరి పరిస్థితుల్లో లారీలను నిలిపివేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. దుమ్ము వల్ల పంటలతో పాటు ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కటుకూరి వెంకటరాజు రెడ్డి, సుందిళ్ల వంశీ, సుందిళ్ల మహేష్, లంబు కిషన్ రెడ్డి, దండ ప్రశాంత్ రెడ్డి, మారుకారి లక్ష్మి, సందుపట్ల పాపిరెడ్డి, పెండ్లి మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

విఒ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/కాసిపేట : మహిళా సంఘాల సమావేశాల నిర్వహణకు విఒ భవనం ఎంతగానో దోహదపడుతుందని సర్పంచ్ సిదాం రాందాస్ పేర్కొన్నారు. మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీ 11, 12 వార్డులలో వీవో భవన నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవన నిర్మా ణం చేపడుతున్నామని, భవనం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలతో పాటు ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు వేదికగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పన్నాల మహేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రత్నం ప్రదీప్, దేవాపూర్ ఉపసర్పంచ్ గు ండ అనసూయ, మద్ది మడ సర్పంచ్ ఆడే దివ్య జంగు, ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, ఎపిఎం రాజ్‌కుమార్, ఎఇ పిఆర్ జగన్, సిసి రాజమల్లు, పంచాయతీ కార్యదర్శి కవిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యకర ఎదుగుదల

ప్రజాపక్షం/హాజీపూర్ : పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకున్నప్పుడే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పెద్దంపేట సర్పంచ్ జాడి వెంకటేష్ అన్నారు. హాజీపూర్ మండలంలోని పెద్దంపేట, గొల్లపల్లి గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, అన్నప్రాసన జరిపిన అనంతరం బాలామృతం పంపిణీ చేశారు. చిన్నారుల బరువు, ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వసుంధర, నాగలక్ష్మి, ఐకేపీ వీవో అధ్యక్షురాలు పొట్టల కవిత, తల్లులు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌కు ఐకాన్‌గా ఎకోపార్క్

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు నిర్మిస్తున్న ఎకో పార్కును అతిత్వరలో అందుబాటులోకి తీసుకురావాలని, ఏరియాకే ఐకాన్‌గా తీర్చిదిద్దాలని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా ఎస్ఆర్ఎస్పి ఓసిపి మార్గంలో చేపట్టిన ఎకో పార్కు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులతో కలిసి పార్కులోని వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. వాటర్ ఫౌంటెన్లు, వాకింగ్ ట్రాక్, సరస్సు, విద్యుత్ దీపాలంకరణ తదితర పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం సూచించారు. గత నెలతో పోలిస్తే పనుల్లో మంచి పురోగతి ఉందని, చిన్నారులు, పెద్దలు ఆహ్లాదకరంగా గడిపేలా అన్ని సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్పి ఓసిపి ప్రాజెక్టు అధికారి సిహెచ్. వెంకటేశ్వర్లు, డిజిఎం హరినారాయణ, సివిల్ హెచ్ఓడి రవికుమార్, ఓసిపి మేనేజర్ శ్రీనివాస్,ప్రాజెక్టు ఇంజినీర్ నాగరాజు,సర్వేయర్ సంపత్,డి వై ఎస్ఇ గుండెరావు,సివిల్,ఫారెస్ట్ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులు, కౌలు రైతులకు ఆర్థిక సాయం అందించాలి

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య డి మాండ్ చేశారు. నస్పూర్–శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లోపించడం వల్లే అన్నదాతలకు ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో మంచిర్యాల జిల్లాలోని 11 మండలాలు ఉన్నాయని, మిగిలిన అర్హత గల మండలాలను సైతం గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. కరువు ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పాటు పేద కుటుంబాలకు రేషన్ బియ్యాన్ని 10 కిలోలకు పెంచి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రేగుంట చంద్రశేఖర్, నాయకులు జోగుల ఆంజనేయులు, వెంకటేశం, లచ్చిరెడ్డి,శంకర్ పాల్గొన్నారు.